గడ్డిఅన్నారంలో వాహనాల తనిఖీ

మలక్‌పేట, జూన్ 27: నగర పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు మలక్‌పేట పోలీసులు గురువారం గడ్డిఅన్నారం చౌరస్తా, మూసారాం బాగ్-అంబర్‌పేట ప్రధాన రహదారిపై మోర్ సూపర్ మార్కెట్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహించారు. మలక్‌పేట ఇన్‌స్పెక్టర్ గుంజె శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎస్ఐలు సురేశ్, నవీన్, జయంత్‌తోపాటు పెట్రోలింగ్ కార్ల సిబ్బంది వాహనాల తనిఖీలు చేపట్టి నంబర్ ప్లేట్లు లేని నాలుగు వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు.

కల్యాణ లక్ష్మి చెక్కులు అందజేత

బడంగ్‌పేట, జూన్27: మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ సమావేశం మందిరంలో కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను గురువారం మేయర్ దుర్గా దీప్‌లాల్ అందజేశారు. 24 మంది లబ్ధిదారులకు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ మణిపాల్ రెడ్డి, కమిషనర్ చంద్రశేఖర్, కార్పొరేటర్లు తదితరులు ఉన్నారు.

యాదవ సంఘం నూతన కమిటీ ఏకగ్రీవం

రామంతాపూర్, జూన్ 27: రామంతాపూర్ యాదవ సంఘం నూతన కమిటీ గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పింజర్ల రఘుయాదవ్,ప్రధాన కార్యదర్శి చెట్టబోయిన అశోక్‌యాదవ్,కోశాధికారి అల్లాడి రాము యాదవ్,కార్యదర్శి సర్వాఆనంద్‌యాదవ్,యువజన విభాగం అధ్యక్షులుగా చెట్టబోయిన సురేశ్‌యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ సందర్భంగా యాదవ సంఘం భవన్‌లో జరిగిన కార్యక్రమంలో సంఘం నేతలు నూతన కమిటీ ప్రతినిధులను ఘనంగా సన్మానించారు. నూతన అధ్యక్షులు మాట్లాడుతూ యాదవులు సంక్షేమ కోసం నూతనకమిటీ కృషి చేస్తుందన్నారు.

మైనర్లు వాహనాలు నడపొద్దు

- బేగంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఏసీపీ శంకర్‌రాజు
- రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న బేగంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఏసీపీ శంకర్‌రాజు

మలక్‌పేట, జూన్ 27: మైనర్లు డ్రైవింగ్ చేయడం ప్రమాదకరమని, చట్టరీత్యా నేరమని బేగంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్(టీటీఐ) ఏసీపీ శంకర్‌రాజు విద్యార్థులకు సూచించారు. సురక్షిత ప్రయాణాల కోసం ప్రతి ఒక్కరూ విధిగా రోడ్డు భద్రతా నియమాలను పాటించాలన్నారు. ట్రాఫిక్ అవేర్‌నెస్ కార్యక్రమంలో భాగంగా దిల్‌సుఖ్‌నగర్‌లోని సాకేత జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రతా, మోటర్ వెహికిల్ యాక్ట్ 1988, 2019లపై ఆయన అవగాహన కల్పించారు. లైసెన్సు లేకుండా డ్రైవింగ్ చేయటం ప్రమాదకరమని, రవాణా చట్ట ప్రకారం నేరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలకు కారణం ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించటమేనని అన్నారు. ఇటీవల కాలంలో మైనర్లు డ్రైవింగ్‌లు, సెల్‌ఫోన్ డ్రైవింగ్‌లు ఎక్కువయ్యాయని, మైనర్లకు వాహనాలు ఇస్తే యజమానికి రూ.25 వేలు జరిమానా, మూడు సంవత్సరాల జైలు శిక్షతోపాటు వాహనం యొక్క రిజిస్ట్రేషన్ కూడా రద్దుచేస్తామని తెలిపారు. విద్యార్థులకు పాస్‌పోర్ట్, వీసా వంటివి జారీకావని అన్నారు. అతివేగంగా, ప్రమాదకరంగా డ్రైవింగ్ చేసే ముందు ఒక్కసారి తమపై ఆధారపడ్డ కుటుంబ సభ్యులను గుర్తుకు తెచ్చుకోవాలని సూచించారు. ట్రాఫిక్ నియమాలపై అవగాహన లేనివారే ఎక్కువగా రోడ్డు ప్రమాదాల బారిన పడుతున్నట్లు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదాల సీసీ ఫుటేజీల ఆధారంగా తెలుస్తుందన్నారు. ట్రాఫిక్ నియమాలు వాహన చోదకుల సురక్షిత ప్రయాణాల కోసమేనన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడుపుతూ ప్రమాదాల బారిన పడుతున్న వారిలో ఎక్కువ శాతం18 నుంచి 40 ఏండ్ల లోపువారే ఉంటున్నారని తెలిపారు. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలను ఒక పాఠ్యాంశంగా బోధిస్తే ట్రాఫిక్ నియమాలపై ప్రత్యేకంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉండదన్నారు. ప్రమాదకరంగా వాహనాలు నడిపి విలువైన జీవితాలను కోల్పోవద్దని సూచించారు. ఈ సందర్భంగా ర్యాష్ డ్రైవింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్, మద్యం తాగి వాహనాలు నడిపి ప్రమాదాల బారిన పడిన రోడ్డు ప్రమాదాలకు సంబంధించిన వీడియోలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ద్వారా చూపించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవా పథకాలను పొందిన మలక్‌పేట ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నాగం చంద్రశేఖర్, ఎస్ఐ మహ్మద్ జానీ, ఏఎస్ఐ సుధాకర్‌రెడ్డి, శివ నారాయణలను ఏసీపీ శంకర్‌రాజులను అభినందించారు. ఈ సాకేత జూనియర్ చైర్మన్ శ్రీధర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ రాంచంద్రారెడ్డి, కళాశాల అధ్యాపకులు, మలక్‌పేట ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నాగం చంద్రశేఖర్, ఎస్ఐలు రాము, మహ్మద్ జానీ, ఏఎస్ఐ సుధాకర్‌రెడ్డి, శివ నారాయణ, ట్రాఫిక్ డైనింగ్ ఇనిస్టిట్యూట్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

మొక్కలు పంపిణీ చేస్తున్న బీజేపీ అర్బన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి

చంపాపేట, జూన్ 27: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని బీజేపీ అర్బన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపు మేరకు ఏక్ పెడ్ మా కే నామ్ అమ్మ పేరుతో ఒక మొక్క నాటుదాం అనే కార్యక్రమాన్ని గురువారం లింగోజిగూడ డివిజన్‌లో సామ రంగారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు డివిజన్ ప్రజలకు పలు మొక్కలను అందజేశారు. అనంతరం సామ రంగారెడ్డి మాట్లాడుతూ డాక్టర్ శ్యామ్‌ప్రకాశ్ ముఖర్జీ జయంతి సందర్భంగా వచ్చే నెల 6వరకు బీజేపీ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. శ్యామ్‌ప్రకాశ్ ముఖర్జీ చేసిన సేవలను ఆయన ఈ సందర్భంగా కొనియాడారు. అనంతరం శ్యామ్‌ప్రకాశ్ జయంతి వేడుకలను పురస్కరించుకుని డివిజన్‌లో అన్నదానం చేశారు. నాయకులు విజయ భాస్కర్, కృష్ణంరాజు, కాకి గంగాధర్‌గౌడ్, ప్రవీణ్ గౌడ్, మల్కాజిగిరి కుమార్, నాగరాజు, రాకేశ్ యాదవ్, హరి ప్రసాద్, భోస్లే శ్రీనివాస్, ప్రశాంత్, వంశీ, పాల్గొన్నారు.

హోమియో వైద్యం అద్భుతం

గణపతి సచ్చిదానందస్వామి,తెహిమీనాబాయి చిత్రపటాలకు పూలమాల వేస్తున్న డాక్టర్ లింగరాజు తదితరులు

రామంతాపూర్,జూన్ 27: దీర్ఘకాల వ్యాధులకు హోమియో వైద్యం అద్భుతంగా పనిచేస్తుందని రామంతాపూర్ ప్రభుత్వ హోమియో వైద్యాశాలలో గురువారం జరిగిన ధీర్ఘకాల శ్వాస కోశ వ్యాధులు అనే అంశంపై జరిగిన సెమినార్‌లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లింగరాజు, ప్రొఫెసర్ రజనీచందర్,హోమియోపతి మాజీ అదనపు సంచాలకులు డాక్టర్ జనార్దన్‌రెడ్డి ,హెచ్ఎంఏటీ అధ్యక్షులు డాక్టర్ గోపాల కృష్ణ పాల్గొన్నారు. అంతకు ముందు గణపతి సచ్చిదానంద స్వామి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేశారు. ప్రముఖ సంఘ సంస్కర్త తెహిమీనాబాయి చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ దుర్గా ప్రసాదరావుతో పాటు పలువురు వైద్యులు,ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

వీధిదీపాల సమస్యలు పరిష్కరించండి

అధికారులతో చర్చిస్తున్న కార్పొరేటర్ జంగం శ్వేతమధుకర్ రెడ్డి

సైదాబాద్, జూన్ 27 : ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలో పలు కాలనీల్లో నెలకొన్న విద్యుత్ వీధి దీపాల సమస్యలపై గురువారం డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేతమధుకర్ రెడ్డి జీహెచ్ఎంసీ ఎలక్ట్రికల్, ఈఈఎస్ఎల్ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనేక ప్రాంతాల్లో విద్యుత్ వీధి దీపాలు లేక పోవటంతో రాత్రివేళల్లో కాలనీల్లో అంధకారం నెలకొందని, అదే విధంగా పలు ప్రాంతాల్లో కొత్త దీపాలను, పోల్స్ ఏర్పాటు చేయాలన్నారు. సంబంధిత అధికారులు రాత్రివేళల్లో కాలనీల్లో పర్యటించి సమస్యలను పరిశీలించి వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆమె అధికారులకు సూచించారు. భాగ్యనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు జంగం మధుకర్ రెడ్డి, ఏఈ హకీం, రహీం, విద్యుత్ లైన్‌మెన్ నరసింహ పాల్గొన్నారు.

అనాథ విద్యార్థులకు సరుకులు అందజేత

ఆర్కేపురం, జూన్ 27 : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమరావతి అసెంబ్లీలో జాయింట్ సెక్రటరీగా పనిచేస్తున్న పి.వి. సుబ్బారెడ్డి ఎల్బీనగర్‌లోని అనాథ విద్యార్థి గృహ విద్యార్థులకు జూలై నెల కోసం రూ.50 వేల రూపాయల రేషన్ సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమైక్య ఆంధ్రప్రదేశ్‌గా ఉన్నప్పటి నుంచి అనాథ విద్యార్థి గృహ విద్యార్థులకు ప్రతి నెలా కొంత ఆర్థిక సహాయం చేస్తున్నానని తెలిపారు. విద్యార్థులు దాతలు అందిస్తున్న సహాయ సహకారాలతో కష్టపడి చదువుతూ ఉన్నతస్థాయికి చేరుకోవాలని సూచించారు. రానున్న రోజుల్లో గృహానికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని చెప్పారు. గృహ అధ్యక్షుడు మార్గం రాజేశ్ ఉన్నారు.

రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి

రామంతాపూర్,జూన్ 27: తెలంగాణలో రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలను కోరుతూ రజక రిజర్వేషన్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపిరజక గురువారం ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించారు. రాష్ట్రం లో రజకులను ఎస్సీ జబితాలో చేర్చే విధం గా సీఎం దృష్టికి తీసుకెళ్లాలని అసెంబ్లీలో బిల్లుప్రవేశపెట్టి కేంద్రానికి పంపాలని కోరారు.

ప్రధానోపాధ్యాయుడు పీటర్‌కు ఘన సన్మానం

మన్సూరాబాద్, జూన్ 27: నాగోల్‌లోని శుభం కన్వెన్షన్ హాల్లో గురువారం నాగోల్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కాకర్లమూడి పీటర్ పదవీ విరమణ సభను నిర్వహించారు. పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం నోసా బృందం భారీ గజమాలతో ప్రధానోపాధ్యాయుడు పీటర్ దంపతులను సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా నోసా అధ్యక్షుడు కందికంటి కన్నాగౌడ్, ప్రధాన కార్యదర్శి మేకల సత్యనారాయణ మాట్లాడుతూ ఉపాధ్యాయుడిగా 36 సంవత్సరాల పాటు సేవలు అందించి ఎంతో మంది విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు పీటర్ పునాదులు వేశారని తెలిపారు. అనంతరం కాకర్లమూడి పీటర్ దంపతులను ఉపాధ్యాయులు, విద్యార్థులు సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి హెడ్ మాస్టర్ రవికుమార్, నోసా అధ్యక్షుడు కందికంటి కన్నాగౌడ్, ప్రధాన కార్యదర్శి మేకల సత్యనారాయణ, ఎస్ఎంసీ సభ్యులు జిల్కపల్లి శ్రీనివాస్‌రెడ్డి, పల్లె లింగంగౌడ్, అనంతుల శ్రీనివాస్‌రెడ్డి, చంద్రశేఖర్ ఆజాద్, నాళ్ల ఉమామహేశ్వర్ గుప్త, సిద్ధి రమేశ్‌గుప్త, డప్పు రాజు, అజ్జుకిషన్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విజయేందర్‌రెడ్డి, పద్మారావు, ఆంజనేయులు, శ్రీనివాస్‌రెడ్డి, రవికుమార్, పిచ్చిరెడ్డి, కృష్ణారెడ్డి, నారాయణ,తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని స్కూళ్లపై చర్యలు తీసుకోవాలి

డిప్యూటీ డీఈవో రాధాకృష్ణకు ఫిర్యాదు చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు

సైదాబాద్, జూన్ 27 : సైదాబాద్ జయనగర్‌లోని సెయింట్ ఆండ్రూస్ పాఠశాల ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కొనసాగిస్తూ, విద్యార్థులపై వేధింపులకు పాల్పడుతున్న పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ విద్యార్థుల తల్లిదండ్రులు విద్యాశాఖ ఆర్‌జేడీ విజయలక్ష్మి, హైదరాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి రోహిణిలకు ఫిర్యాదు చేశారు. అందుకు సంబంధించిన కాపీలను గురువారం సైదాబాద్ జోన్ ఉప విద్యాశాఖ అధికారి తిరునగరి రాధాకృష్ణకు అందజేసి పరిస్థితులను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాల గదుల్లో పాఠ్య పుస్తకాలు, నోట్‌బుక్స్, స్టేషనరీ విక్రయిస్తుడంటంతో అధికారులు సీజ్ చేశారని, అదే విధంగా కనీస వసతులు, క్వాలిఫైడ్ టీచర్లు లేకుండా కొనసాగిస్తున్నారని, అధిక ఫీజులను వసూళ్లు చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనలు అమలు చేయని పాఠశాల యాజమాన్యంపై తగిన చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశామని పేర్కొన్నారు.

గంటల తరబడి ట్రాఫిక్ జామ్

బడంగ్‌పేట, జూన్27: బడంగ్‌పేట, బాలాపూర్ చౌరస్తా, నాదర్‌గుల్‌లో ట్రాఫిక్ నియంత్రణ పూర్తిగా కొరవడింది. గురువారం గంటల తరబడి వాహనాల ట్రాఫిక్ జామ్ అయినా ట్రాఫిక్ పోలీసుల జాడ కన్పించలేదు. నగరంలో ఉన్న కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలలు ఇబ్బడిముబ్బడిగా రావడంతో ప్రైవేట్ బస్సులు ఎక్కువయ్యాయి. ఉద్యోగాలకు పోవలసిన వారికి సమయం వృదా అవుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రయాణికులు 100 డయల్ చేసినా, పోలీసులకు ఫోన్ చేసిన స్పందన లేదని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ట్రాఫిక్ పోలీసులకు చలానాల పై ఉన్న శ్రద్ధ ట్రాఫిక్ కంట్రోల్ చేయాలన్న ఆలోచన లేక పోవడం పై ప్రయాణికులు, వాహన దారులు మండి పడుతున్నారు. గురువారం బడంగ్‌పేట చౌరస్తాలో గంటల తరబడి ట్రాఫిక్ జామ్ అయితే స్థానికులే ట్రాఫిక్ క్లియర్ చేసి పంపించారు. ట్రాఫిక్ పోలీసుల తీరు పట్ల స్థానికులు మండిపడుతున్నారు.

అభివృద్ధి పనులు పరిశీలన

రామంతాపూర్,జూన్ 27 : ఉప్పల్ డివిజన్‌లో రూ.75 లక్షలతో జరగుతున్న అభివృద్ధి పనులను గురువారం కార్పొరేటర్ మందమూల రజితా పరమేశ్వర్‌రెడ్డి పరిశీలించారు. నాణ్యతలో ఎలాంటి లోపం లేకుండా చూడాలన్నారు. విజయపురి కాలనీలో డ్రైనేజీ పనుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ వసంత,నాయకులు మోహన్‌రెడ్డి,దేవిరెడ్డి,రవికుమార్ గౌడ్,మదన్‌గౌడ్,ప్రభాకరెడ్డి, వెంకన్న, బాబు తదితరులు పాల్గొన్నారు.

అండర్‌పాస్ రోడ్డు నిర్మాణ పనులు అడ్డగింత

మాట్లాడుతున్న మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి

మన్సూరాబాద్, జూన్ 27: ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టిన తరువాతనే పనామా, సుష్మ చౌరస్తాలో రోడ్ల అభివృద్ధి పనులను చేపట్టాలని మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి తెలిపారు. విజయవాడ జాతీయ రహదారి చింతలకుంటలోని దుర్గావిలాస్ హోటల్ నుంచి ఆటోనగర్ వరకు నిర్మిస్తున్న అండర్‌పాస్ రోడ్ల నిర్మాణ పనులను గురువారం జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో అడ్డుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ జాతీయ రహదారిపై నిర్మిస్తున్న అండర్‌పాస్ రోడ్డుకు సంబంధించి పూర్తి వివరాలను ఆర్‌అండ్‌బీ శాఖ అధికారులు మొదట ప్రజలకు వివరించాలన్నారు. మట్టితో కూడిన ఎత్తైన అండర్‌పాస్ వలన రోడ్లకు ఇరువైపులా ఉన్న వ్యాపారులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందన్నారు. ప్రజలు, వ్యాపారులకు ఇబ్బందులు సృష్టించే అండర్‌పాస్ రోడ్ల నిర్మాణాలపై పునరాలోచన చేయాలని లేని పక్షంలో పనులు అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి, ఎల్బీనగర్ నియోజవర్గం బీజేపీ కన్వీనర్ కొత్త రవీందర్‌గౌడ్, నాయకులు అంజన్‌కుమార్, జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, నూతి శ్రీనివాస్, విజయ్‌కుమార్, బండారి భాస్కర్, ఎల్లారెడ్డి, కవితారెడ్డి, కడారి యాదగిరియాదవ్, ప్రవీణ్‌కుమార్, పారంద సాయి పాల్గొన్నారు.

ఉచిత శిక్షణ

ఆర్కేపురం, జూన్ 27 : సరూర్‌నగర్‌లోని నందు ఆర్మీ ఫిజికల్ అకాడమీ ఆధ్వర్యంలో అగ్నివీర్ విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు అకాడమీ డైరెక్టర్ నందు నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2016 నుంచి ఉచిత శిక్షణ ద్వారా ఎంతో మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించారని తెలిపారు. ఆర్మీ, ఎస్ఎస్‌సీ జీడీ, ఆర్‌పీఎఫ్, ఎస్ఐ, పీసీలుగా ఎంపికయ్యారని చెప్పారు. ప్రతిభ ఉన్న పేద విద్యార్థులు కలను నిజం చేయాలనే ఆకాంక్షతోనే ఈ కార్యక్రమం మొదలుపెట్టామని ఆ దిశగా ఎంతో మందిని దేశ సేవకులుగా తీర్చిదిద్దటం ఆనందదాయకంగా ఉందని పేర్కొన్నారు. అగ్నివీర్ విద్యార్థులకు 1600 పరుగు కోసం ప్రత్యేక ట్రైనింగ్, ప్రాక్టీస్ ఎక్విప్మెంట్, పుల్ అప్ బార్ ఏర్పాటు చేశామని, పరీక్షలో అర్హత సాధించిన విద్యార్థులు తమ రిజల్ట్ షీట్ తీసుకొని వచ్చి జాయిన్ అవ్వచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ఘనంగా బ్రహ్మోత్సవాలు

ఎల్బీనగర్, జూన్ 25: శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. దిల్‌సుఖ్‌నగర్‌లోని గడ్డిఅన్నవర క్షేత్రంలో వెలసిన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం ధన్వంతరి హోమం, శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ నర్సింహ గుప్త, కోశాధికారి రమేశ్, మాజీ చైర్మన్ సూరి శెట్టి వీరేశం, సత్యనారాయణ, పాల్తీ శ్రీనివాస్, నాగేందర్, ప్రొద్దుటూరి కుమారస్వామి , వక్కలంక శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

నందిహిల్స్ కాలనీలో అక్రమ నిర్మాణాలు కూల్చివేత

అక్రమ నిర్మాణాలను కూల్చివేయిస్తున్న అధికారులు

బడంగ్‌పేట, జూన్27: మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నందిహిల్స్ కాలనీలో ఉన్న షెడ్డును తీవ్ర ఉద్రిక్తతల మధ్యన మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ ఆదేశాల మేరకు టౌన్ ప్లానింగ్ అధికారి మహేశ్ గురువారం కూల్చివేయించారు. కోర్టు ఆదేశాల మేరకు షోకాజ్ నోటీస్ జారీ చేసిన తర్వాత కూల్చివేయడం జరిగిందని కమిషనర్ పేర్కొన్నారు. భారీ పోలీస్ బందో బస్తు తో కూల్చివేసినట్లు తెలిపారు. కోర్టు ఇచ్చిన డైరెక్షన్ ప్రకారం కూల్చివేసిన రిపోర్టు కోర్టుకు పంపవలసి ఉందన్నారు. కూల్చివేయడానికి వచ్చిన అధికారులతో షెడ్డు యజమానులు వాగ్వాదానికి దిగారు. ఎలాంటి అనుమతులు లేకుండా మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్‌లో పుట్టగొడుగులా అక్రమ నిర్మాణాలు వెళుస్తుంటే పట్టించుకోని అధికారులు చిన్న షెడ్డును కూల్చడం పై వారు అభ్యంతరం వ్యక్తం చేశారు. అధికారుల కను సంధానంలో అడ్డుగోలుగా నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. బాలాపూర్ చౌరస్తాలో ఎలాంటి అనుమతులు లేకుండా షెడ్లు వెలిసిన ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తున్నారు. చెరువుల పరిధిలో, ప్రభుత్వ భూమిలో నిర్మాణాలను ఎందుకు కూ ల్చడం లేదన్నారు. సెల్లార్‌తో సహా ఆరు ఏడు అంతస్తులు ఉన్నా పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. అక్రమ నిర్మాణాల జాబితాను పై అధికారులకు అందజేస్తామని కొంత మంది కార్పొరేటర్లు సైతం పేర్కొంటున్నారు. అధికారులు పక్షపాత దోరణిలో పనిచేస్తున్నారన్నారు. కొన్ని చోట్ల నోటీసులు జారీచేసి అధికారులు చేతులు దులుపు కుంటున్నారని కార్పొరేటర్లు ఆరోపిస్తున్నారు.

నేడు సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో యోగా

ఆర్కేపురం, జూన్ 27 : సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో సహజ యోగా ధ్యానం శుక్రవారం నిర్వహిస్తున్నామని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సహజ యోగా రాష్ట్ర కోఆర్డినేటర్ గౌరి కృష్ణ ,మాజీ కోఆర్డినేటర్ మల్లారెడ్డి తెలిపారు. గురువారం సరూర్‌నగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. మాతాజీ నిర్మల దేవి స్థాపించిన సహజ యోగా నేడు సుమారు 170 దేశాల్లో వ్యాపించి సహజ యోగా ధ్యాన కేంద్రాలను స్థాపించబడ్డాయన్నారు. ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది కుల మత ప్రాంత వయసుతో సంబంధం లేకుండా సహజ యోగా సాధన చేస్తూ తాము ఎదుర్కొంటున్న శారీరక, మానసిక భావోద్వేక సమస్యలను పరిష్కరించుకుంటూ ఆధ్యాత్మికతమైన సంతృప్తిని పొందుతున్నారని తెలిపారు. తెలంగాణలో ఉన్న ప్రతి మనిషికి సహజ యోగ ద్వారా వచ్చే ప్రశాంతతను ఆనందాన్ని అందించడానికి హైదరాబాద్ రీఅలైజేషన్ టూర్‌ని పెద్ద ఎత్తున నిర్వహించడానికి ప్రణాళిక సిద్ధం చేశామని చెప్పారు. 500 మంది ప్రతినిధులు భారతదేశంలోని వివిధ రాష్ట్రాలతో పాటు దేశాల నుండి అతిథులు వచ్చి పాల్గొంటున్నారని పేర్కొన్నారు. ఈ నాలుగు రోజులు ఉదయం నుండి సాయంత్రం నాలుగు వరకు సహజ యోగ పరిచయ కార్యక్రమాలు స్ట్రేస్ మేనేజ్మెంట్ సెషన్‌ను వివిధ కళాశాలు, పాఠశాలలో నిర్వహించబోదున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కోఆర్డినేటర్ మల్లారెడ్డి, రామ్మోహన్‌రావు, సుబ్బిరెడ్డి, కమిటీ మెంబర్స్ సుప్రజ, సభ్యులు సునీల్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

బాక్స్ డ్రైనేజీ పనులు పరిశీలన

రామంతాపూర్,జూన్ 27: రామంతాపూర్ డివిజన్‌లోని వివేక్‌నగర్‌లో 1కోటి 50 లక్షల వ్యయంతో చేపడుతున్న బాక్స్ డ్రైనేజీ పనులను కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్‌రావు గురువారం పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వివేక్‌నగర్ వీధింబర్ 1నుంచి 10 వరకు వర్షపునీరు, వరదనీటితో ఎన్నో ఏళ్లనుంచి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ వరదకాలువ పనులు పూర్తైతే స్థానికుల ఇబ్బందులు తొలగుతాయన్నారు. త్వరగా పనులు పూర్తి చేసి అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ నాగమణి,ఏఈ శ్వేత,వర్క్‌ఇన్‌స్పెక్టర్ మహేందర్ పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT COURTS AT L.B.NAGAR
O.S.No. 2617 of 2019
Between: Canara Bank, Bandlaguda Branch, R.R. Dist. ...Plaintiff
And
M/s Sanvika Flyash Bricks and others ...Defendants
To
1. M/s Sanvika Flyash Bricks, A partnership firm Registered under the provisions of the Indian Partnership Act, 1932, with Office at Sy.No. 122, Opp: Indu Aranya Pallavi Apartments, Muthuguda Village, Thattiannaram, Hayathnagar Mandal, R.R. Dist., Rep, by its Partners Sri M.Naveen and Smt. M.Sulochana.
2. Sri M.Naveen, S/o. M.Chokka Rao, Aged about 38 years, Occ: Business, R/o. Flat No. 202, Vijaya Residency, Padmavathi Colony, Bandlaguda, Nagole, R.R. Dist., Ph. No. 9666602047.
3. Smt. M.Sulochana, W/o. M.Chokka Rao, Aged about 58 years, Occ: Business, R/o. Flat No. 202, Vijaya Residency, Padmavathi Colony, Bandlaguda, Nagole, R.R. Dist., Ph. No. 8374411192.
Take notice that the above named Plaintiffs have instituted the above suit against you for recovery of **Rs. 11,59,184/-** together with costs and future interest. You are hereby summoned to appear before the Hon'ble Court in person on the **12th July, 2024 at 10.30 a.m.** In default of your appearance on the day aforementioned, the suit will be heard and determined in your absence.
//By Order of the Court//